

శిథిలావస్థలో గ్రామపంచాయతీ ట్రాక్టర్

# మూలనపడ్డ పంచాయతీ ట్రాక్టర్

- ఎల్లూరులో అంతా అస్తవ్యస్తం
- పట్టించుకోని అధికారులు

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 29: ప్రత్యేకాధికారుల పాలనలో పల్లెల ప్రగతిపై పట్టింపు కరువైంది. మండలంలోని ఎల్లురూలో కేసీఆర్ ప్రభుత్వం అందించిన ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ మూలకు పడ్డది. మరమ్మతు చేయించేవారు లేకపోవడంతో శిథిలావస్థకు చేరింది. దీంతో గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోతున్నది. గతంలో ఇంటింటికీ వచ్చి చెత్త సేకరించిన సిబ్బంది ఇప్పుడు పట్టించుకోవడంలేదు. ట్యాంకర్ ద్వారా నీరందించకపోవడంతో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, ఎవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. సర్పంచులు లేకపోవడం, ప్రత్యేకాధికారులు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

# ప్రతి కూలీకి వంద రోజుల పని కల్పిస్తాం



కూలీలు చేపడుతున్న కందకాల పనులను పరిశీలిస్తున్న ఏపీవో శాకీర్ ఉస్మానీయా

**ఈజీఎస్ ఏపీవో శాకీర్ ఉస్మానీ**

తిర్యాణి, ఫిబ్రవరి 29 : ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతికూలీకి వందరోజుల పని కల్పిస్తామని ఈజీఎస్ ఏపీవో శాకీర్ ఉస్మానీ అన్నారు. మండలంలోని గంభీరావుపేట్, నాయకపుగూడ, తలాండి గ్రామాల్లో గురువారం జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పని దినాలు నిండని 1,643 మంది కూలీలను గుర్తించడం జరిగిం దన్నారు. వారందరికి ఫిబ్రవరి, మార్చి చివరి వారంలోగా 100 రోజుల పని దినాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.11 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో రూ.6.80 కోట్లు మట్టి, ఇతర పనుల కోసం కాగా మరో రూ.4.20 కోట్లు మెటీరియల్ పనులకు మంజూరైనట్లు తెలిపారు. ఏప్రిల్‌లో పనులు ప్రారంభించి మండలంలోని సుమారు 5,400 మంది కూలీలందరికి ఉపాధి కలిగేల చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత ఉండేల చూడాలన్నారు. కార్యక్రమంలో టీఏ, ఎఫ్ఏ, పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల నిర్వహణ పై దృష్టి సారించాలి

వాంకిడి, ఫిబ్రవరి 29 : మండలంలో ఉపాధి హామీ పనులు నిర్వాహణ పై దృష్టి సారించాలని ఎంపీడీవో వరలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది,గ్రామ కార్యదర్శులతో ఉపాధి హామీ పనులు నిర్వాహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 100రోజుల ఉపాధి పనులు కల్పించేలా జీపీల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ ఈజీఎస్ ఏపీలో శ్రావణ్‌కుమార్, టీఏలు,ఎఫ్ఏలు, కార్యదర్శులు ఉన్నారు.

# భూ నిర్వాసితులకు సింగరేణి పెద్దపీట

**బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్**

రెబ్బెన, ఫిబ్రవరి 29: భూనిర్వాసితులకు సింగరేణి పెద్దపీట వేస్తుందని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియా నర్సాపూర్ పునరావాసకాలనీలో గురువారం హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. పునరావాస కాలనీలలో సింగరేణి యాజమాన్యం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని చెప్పారు. సంస్థ నిధులతో ఆలయాన్ని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏరియా ఏజీఎం తిరుమల్‌రావు, డీజీఎం(సివిల్) సతీశ్‌బాబు, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, మేనేజర్ మహేశ్, ఎంపీటీసీ యశోద, గ్రామస్తులు జంగుపటేల్, కన్నయ్య, జమున ఉన్నారు.



నర్సాపూర్ పునరావాస కాలనీలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

# కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 29: దేశవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కలెక్టర్ కార్యాలయంలో గురువారం డీఆర్వో లోకేశ్వర్‌కు ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి జోగే ఉపేందర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతు మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులు, సంపన్న వర్గాలకు దేశసంపదను దోచిపెడుతుందని ఆరోపించారు. కార్మిక చట్టాలను పరిశ్రమల అధిపతులకు అనుకూలంగా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నదని ఆరోపించారు. ప్రస్తుతం భవన నిర్మాణంలో ప్రభుత్వం కడుతున్న ఒక శాతం సెస్‌ను 2 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన భవన నిర్మాణ కార్మిక కుటుంబానికి రూ.10లక్షలు, సహజ మరణం పొందితే రూ.5 లక్షలు, పెండ్లి కానుక లక్షకు పెంచాలని, పిల్లల చదువుకు స్కాలర్షిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పింగర్ ప్రింట్స్ విధానం తొలగించి పాత పద్ధతిలో గుర్తింపు కార్డులు ఇవ్వాలని విన్నవించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నిర్మాణ కార్మికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, శ్రమను నమ్ముకొని నిరంతరం ఆకాశాన్నంటే భవనాలు నిర్మిస్తున్నప్పటికీ నిర్మాణ కార్మికుల బతుకుల్లో మాత్రం ఎంతమాత్రం మార్పు లేదని ఆయన అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భవన నిర్మాణ కార్మికులు సంఘటిత శక్తిని చాటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టీ.దివాకర్, ఉపాధ్యక్షుడు శంకర్,చిరంజీవి, భాస్కర్ పాల్గొన్నారు.



డీఆర్ఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

# ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన టీచర్లకు అవార్డులు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 29: ఆశ్రమ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులకు గుర్తించి అవార్డులు అందిస్తామని గిరిజన సంక్షేమ ఉపసం చాలకులు రమాదేవి ప్రకటించారు. బుధవారం ఆసిఫాబాద్‌లోని ఆదర్శ క్రీడా పాఠశాల ఐదో వార్షికోత్సవం, పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఆశ్రమ స్కూళ్లల్లో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిం చిన విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులకు ,సబ్జెక్టు ఉపాధ్యాయులు వేర్వేరుగా అవార్డులను అందించనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఫలితాల సాధనలో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. ఉత్తమ ఫలితాల కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ ఏడాది జిల్లా , రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో క్రీడా పాఠశాల నుంచి 22 మంది విద్యార్థులు పాల్గొనడం అభినందనీ యమ న్నారు. ఇదే స్ఫూర్తితో అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని అభిలషించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏసీఎంసీ ఉద్ధవ్, డీఎస్‌వో మీనా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైతం కృష్ణారావు, క్రీడ కోచ్ లు విద్యాసాగర్, అరవింద్ తిరుమల్, బాలుర స్కూల్ టీచర్లు వైరాగడ లక్ష్మణ్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న డీడీ రమాదేవి

## పని ప్రదేశంలో వసతులు కల్పించాలి



ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో కృష్ణారావు

కెరమెరి, ఫిబ్రవరి 29: ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో వసతులు కల్పించాలని ఎంపీడీవో కృష్ణారావు అధికారులను ఆదేశించారు. గురువారం కెరమెరిలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. దేవాపూర్‌లో నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈజీఎస్ కూలీలకు తాగునీరు, టెంట్‌లు, ఫస్ట్ ఎయిడ్ కిట్‌లను అందుబాటులో ఉంచాలని టీఏ, ఎఫ్ఏలకు సూచించారు. పనుల వివరాలను నోటీసు బోర్డుల్లో పెట్టాలన్నారు. నర్సరీలో మొక్కల రక్షణకు షెడ్డు నిర్మించాలన్నారు. సెగ్రిగేషన్‌షెడ్ సేంద్రియ ఎరువు తయారీపై దృష్టి పెట్టాలని కోరారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి భీమయ్య ఉన్నారు.

## గోశాలకు ఆవు లేగదూడ దానం



కౌటాల: గోమాతను శివాలయంలోని గోషాలకు దానం చేస్తున్న భక్తులు

కౌటాల, ఫిబ్రవరి 29: కౌటాల శివాలయంలోని గోశాలకు గురువారం గుడ్లబోరికి చెందిన సాగర్‌రావు దంపతులు ఆవు లేగదూడను దానం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు అంబేద శంకరయ్య, సంతోశ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అభిషేకం, అర్చన, దీపారాధన నిర్వహించారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ గోదానం ఎన్నో జన్మల పుణ్య ఫలమన్నారు. ఇక్కడ వెంకట్‌రావు, మైపాల్ ఉన్నారు.

## కరాటే విజేతలకు అభినందన



కౌటాల: విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ గోపాల్

కౌటాల, ఫిబ్రవరి 29: కౌటాల భారతి విద్యామందిర్ విద్యార్థులు దుర్గం సాయితేజ, నాగపురి సిద్దార్థ ఇటీవల కాగజ్‌నగర్‌లో నిర్వహించిన కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో విజేతలుగా నిలిచారు. గురువారం స్కూల్ కరస్పాండెంట్ దుర్గం గోపాల్ వీరికి సర్టిఫికెట్లు, మెడల్స్ అందించి అభినందించారు.

## రైలు కింద పడి ఒకరి మృతి

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 29 : మండలకేంద్రంలోని గొల్లవాడ కాలనీకి చెందిన గాదం భీమయ్య (53) గురువారం చీలపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో రైలు కిందపడి మృతి చెందినట్లు కాగజ్‌నగర్ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సురేశ్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. భీమయ్య బర్రె కోసం వెతుకుతూ గురువారం ఉదయం గొల్లవాడ సమీపంలోని చీలపల్లి అండర్ బ్రిడ్జి దగ్గర రైలు పట్టాలు దాటుతుండగా, బల్లార్ష నుంచి మంచిర్యాల వైపు వెళ్లే రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్‌టౌన్ , ఫిబ్రవరి 29 : బకాయిపడ్డ పన్నులను చెల్లించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న వన్‌టైప్ స్కీమ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ అంజయ్య అన్నారు. 2022-23వ సంవత్సరానికి గాను ఆస్తిపన్ను బకాయిలపై వన్‌టైమ్ స్కీమ్ ద్వారా 90శాతం వడ్డీ మాఫీ చేసి 10శాతంతో చెల్లించేందుకు అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకుని బకాయిపడ్డ పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## వరి పంటల పరిశీలన

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 29 : మండలకేంద్రంలోని దుబ్బగూడ శివారులోని వరి పంట పొలాలను గురువారం మండల వ్యవసాయాధికారి మధులత పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రైతులకు పలు సలహాలు, సూచనలు చేశా రు. కార్యక్రమంలో ఆమె వెంట రైతులు, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

## నర్సరీ పరిశీలన

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 29 : మండలంలోని నవేగాంలోని నర్సరీని గురువారం ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలిం చారు. అనంతరం పంచాయతీలో రికార్డు లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని పంచాయతీ కార్య దర్శిని ఆదేశించారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో రామ్మోహన్, సిబ్బంది ఉన్నారు.

## విశ్వకర్మ యోజనను వినియోగించుకోవాలి

లింగాపూర్, ఫిబ్రవరి 29: ఆర్థికంగా వెనుకబడిన వృత్తిదారులకు చేయూతనందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండలాధ్యాక్షుడు రాథోడ్ రమేశ్ గురువారం ప్రకటనలో కోరా రు.ఈ పథకం ద్వారా అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రూ.10లక్షల వరకు ఆర్థిక సహాయం బ్యాం కు ద్వారా అందిస్తామని తెలిపారు.సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఇక్కడ నాయకులు జాదవ్ అశోక్,అడె అశ్విన్, దవిత్ కుమార్ ఉన్నారు.

## ఇష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి

వాంకిడి, ఫిబ్రవరి 29 : విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నతంగా ఎదగాలని జడ్పిఈఎస్ఎస్ పాఠశాల (హెచ్ ఎం)నటరజ్ నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం నిర్వహించారు.మాట్లాడారు విద్యార్థులు మానసిక ఒత్తిడి గురికాకుండా పరీక్షల సమయంలో ఇష్టంతో చదివి 100 శాతం ఉత్తీర్ణతతో పాటు మంచి గ్రేడును సాధించాలన్నారు.

# ఈస్‌గాం శివమల్లన్న ఉత్సవ కమిటీ ఎన్నిక



ఈస్‌గాం ఆలయంలో నూతన కమిటీని సన్మానించిన ఆలయ అధికారులు

కాగజ్‌నగర్ టౌన్ , ఫిబ్రవరి 29 : మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవ కమిటీని నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు జారీ చేశారని ఆలయ ఈవో గర్రెపెల్లి వేణుగోపాల్ గుప్తా తెలిపారు. చైర్మన్‌గా మైలారపు మురళీధర్, సభ్యులుగా ఎమ్మాజి శారద, హరిప్రసాద్ సోని, సుంగారపు ప్రసా ద్, జర్పుల తిరుపతి, రాంటెంకి సత్తయ్య నియమితుల య్యారు. చైర్మన్, కమిటీ సభ్యులు గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంంతరం వారిని సన్మానించారు.



గోలేటి వారసంతలో అన్నదానం నిర్వహిస్తున్న గోలేటి సోషల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

## వారసంత లో అన్నదానం

రెబ్బెన, ఫిబ్రవరి 29: గోలేటిటౌన్‌షిప్ లో ప్రతి గురువారం నిర్వహించు వారసంతలో గోలేటి సోషల్ వేల్ఫేర్ సోసైటి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం గోలేటి వాస్తవ్యుడు కడతల తిరుపతి సహకారంతో నిర్వహించినట్లు సొసైటి సభ్యులు వసీం, మోఈజ్, సైఫ్, తిరుపతిలు తెలిపారు. వారసంత నిర్వహణకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారికి అన్నదానం ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు.

# ఈవీఎంలపై అవగాహన

కాగజ్‌నగర్ ఎస్పీయం కాలనీ, ఫిబ్రవరి 29: కాగజ్‌నగర్ అర్డీవో ఆఫీసులో రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తమకు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినియోగించుకోవాలని తద్వారా మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం దేశ పౌరుల చేతుల్లోనే ఉందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు ఎల్ల గౌడ్, నాగేశ్వరరావు, దేవయ్యలకు నిర్వాహకులు ఎం నారాయణ, అవగాహన కల్పించారు.




ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ

# బీఎస్ఎన్ఎల్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి

తిర్యాణి , ఫిబ్రవరి 29 : బీఎస్ఎన్ఎల్ టవర్ల నిర్మాణాల్లో అధికారులు నిర్లక్ష్యం వీడి త్వరిత గతిన పనులు పూర్తీ చేయాలని గడలపల్లి ఎంపీటీసీ,బీజేపీ జిల్లా నాయకులు సారా రమేశ్ గౌడ్ కోరారు. గురువారం తిర్మాణిలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా మారుమూల గ్రామాల్లోని ప్రజలందరికీ బీఎస్ఎన్ఎల్ సేవలు విస్తరింపజేయాలనే ఉద్యేశంతో సెల్ టవర్లను మంజూరు చేసిందన్నారు. భీంపూర్, కొ ర్లొంక, డోంగురాం, కౌఠగాం, గుండాల, మంగీ, మాణిక్యాపూర్,భీంజీగూడ, గొయాగాం,గుండాల (రాజగూడ)తదితర గ్రామాలను కలుపుకుని 13 టవర్లను ఏడాది క్రితమే మంజూరైనట్లు తెలిపారు. వీటి నిర్మాణంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయ న్నారు. నెట్‌వర్క్ సేవలు లేకపోవడంతో గ్రామీణులు అష్టకష్టాలు పడుతు న్నారన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి గడువులోగా ఈ సెల్ టవర్లు నిర్మించాలని సూచించారు. సమావేశంలో బీజేపీ నాయకులు గేడం సుభాశ్,తోడసం భాస్కర్,గాయెంగి తిరుపతి,వల్క శ్రీధర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గడలపల్లి ఎంపీటీసీ,బీజేపీ జిల్లా నాయకుడు సారా రమేశ్ గౌడ్

# ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ పరీక్ష

తిర్యాణి,ఫిబ్రవరి 29:తిర్యాణి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగినట్లు సీఎస్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు తెలిపారు. 213మంది విదార్థులకు గాను 193 మంది హాజరు కగా 24మంది గైర్హాజరైనట్లు తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్ శ్యాంమూర్తి, డీవో పర్యవేక్షించినట్లు తెలిపారు.

జైనూర్,ఫిబ్రవరి 29: మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో గురువారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాయి. పరీక్ష కేంద్రాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు.

**348 మంది హాజరు..**

కౌటాల, ఫిబ్రవరి 29: కౌటాల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలకు గురువారం 359 మందికి గానూ 348 హాజరయ్యారని సెంటర్‌సీఎస్ బాలకిషన్‌రావు తెలిపారు. 11 మంది విద్యార్థులు పరీక్ష రాయలేదని వెల్లడించారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

కాగజ్‌నగర్ టౌన్ , ఫిబ్రవరి 29 : రైతులకు నకిలీ విత్తనాలను అమ్మితే డీలర్లపై కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ హెచ్చరించారు. గురువారం వ్యవసాయశాఖ కార్యాలయంలో విత్తన, ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీలర్లు ఆయా షాపుల వద్ద అమ్మిన, స్టాక్ ఉన్న వివరాలను రైతులకు కన్పించే విధంగా స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఎవరైనా డీలర్లు గ్లైసిల్ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. డీలర్లకు లైసెన్స్‌ను ఓఎల్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేసే విధానంపై శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. ఎక్కడైనా గ్లైసిల్ విత్తనాలు ఉన్నట్లు తెలిస్తే వ్యవసాయశాఖ, పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 29 : మండలంలోని గన్నారం గ్రామ పంచాయతీ మండువ గ్రామానికి చెందిన కుమ్మరి రోజ (25) గురువారం అనుమానాస్పదంగా మృతిచెందినట్లు ఈస్‌గాం ఎస్ఐ రామన్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం. కుమ్మర రోజకు ఐదేళ్ల క్రితం వివాహం జరిగిందని, భర్తతో విడాకులు తీసుకుని తల్లిదండ్రుల వద్దనే ఉంటు జీవనం సాగిస్తుందన్నారు. బుధవారం తల్లిదండ్రులు బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చే సరికి రోజ కన్పించకపోవడంతో కుటుంభీకులు, స్థానికులు రాత్రి వరకు వెతకగా ఆచూకి దొరకలేదు. తిరిగి గురువారం తెల్లవారుజామున ఇంటి సమీపంలోని పెరట్లో ఉన్న పొదల్లో రోజా మృతదేహాన్ని గురించినట్లు తెలిపారు. పోలీసులకు సమాచారం అందించడంతో కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. మృతురాలి తల్లి కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-AII

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677